విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 26, జూలై 2024

మహానంది అరటికి దేశవ్యాప్త గుర్తింపుకు తీసుకవస్తాం

- చెంచుగూడెంలో సమస్యలను పరిష్కరిస్తా
- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

విశాలాంధ్ర - నంద్యాల : మహానంది మండలంలో సాగుచేసే సుగంధం అరటికి దేశవ్యాప్తంగా గుర్తింపు తీసుకురావడానికి కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా తెలిపారు.గురువారం మహానంది మండలం బుక్కాపురం గ్రామంలో బనానా ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీని సందర్శించి అరటి ఉత్పత్తి దారులతో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ మహానంది సుగంధ అరటికి దేశవ్యాప్తంగా గుర్తింపు తీసుకవచ్చి జియో ట్యాగింగ్ కోసం ప్రయత్నిస్తామన్నారు. అరటి రైతులు తమ అనుభవాలకు తోడు ఆధునిక సాంకేతిక పద్ధతులను వినియోగించుకోవాలన్నారు. పండించిన అరటి పంటలకు ఏపీ ఎక్స్‌పోర్ట్ డెవలప్మెంట్ అథారిటీ ద్వారా మార్కెటింగ్ కు కృషి చేయాలని ఉద్యాన శాఖ అధికారులను ఆదేశించారు. దెబ్బతిన్న అరటి పంటలకు వాతావరణ ఆధారిత ఇన్సూరెన్స్ వచ్చేలా ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపుతామని తెలిపారు. రైతులు కోరిన 2 లక్షల వరకు పంట రుణాల పరిమితిని పెంచేందుకు కృషి చేస్తామన్నారు. అల్లీనగరం గ్రామంలో అరటి తోటలను, బుక్కాపురం పంచాయతీ శ్రీనగర్‌లో పసుపు పంటను కూడా కలెక్టర్ సందర్శించి సాగు ఖర్చులు, పంట సాగు విధానాలను రైతుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉద్యాన క్షేత్ర స్థాయి అధికారులు రైతులకు అందుబాటులో ఉండి ఆధునిక పద్ధతులను తెలియజేయడంతో పాటు పంట దిగుబడి నాణ్యత పెంచేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం మహానందిలోని చెంచులక్ష్మి గూడెం వద్దకు చేరుకొని మామిడితోట చేపట్టిన గిరిజన రైతులతో ముచ్చటిస్తూ మామిడి తోటలోని అంతర్గత పంటలకు ఆదాయం వచ్చేలా వేసుకోవాలన్నారు. మీ పిల్లలు ఏమి చదువుతున్నారు, ఎలా ఉన్నారు అంటూ వివరాలు అడిగారు. పాఠశాలల్లో ఫీజులు అడుగుతున్నారని గిరిజన మహిళలు తెలుపగా తాను మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. చెంచుగూడెంలో ఆర్ఓఎఫ్ఆర్ కింద మిగిలిన రైతులకు పట్టాల పంపిణీకి, విద్యుత్ కనెక్షన్ కు చర్యలు తీసుకుంటానని కలెక్టర్ గిరిజనులతో అన్నారు. ఎన్ఆర్ఇజిఎస్ కింద డ్వామా ఏర్పాటు చేసిన ఫారం పాండ్‌లను కలెక్టర్ పరిశీలిస్తూ రెండు ఎకరాలకు ఒక్కొక్క ఫారం ఫండ్ త్రవ్వుకునేలా చర్యలు తీసుకోవాలని ఏపీడిని కలెక్టర్ ఆదేశించారు. చెంచు గూడెంలో పొలం గట్టు చుట్టూ ఇచ్చిన కొబ్బరి మొక్కలను సంరక్షించి పెంచాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి నాగరాజు, నాబార్డ్ డిడిఎం సుబ్బారెడ్డి తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలి

విశాలాంధ్ర-డోన్ : పట్టణ సమీపంలో ఉన్న బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ గీతను సస్పెండ్ చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు, జిల్లా కార్యవర్గ సభ్యులు సుంకయ్యలు అన్నారు. గురుకుల పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న సెక్యూరిటీ సూపర్వైజర్ వీధులు నిర్వహి స్తున్న సుమిత్ర ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆమెను వారు గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా సుమిత్ర పాఠశాలలో జరిగిన విషయాన్ని సీపీఐ నాయకులకు వివరించారు. దాదాపుగా 15 సంవత్సరాలు విధులు నిర్వహిస్తున్నని, సోమవారం రోజున అక్కడ చదువు కుంటున్న ఆరవ తరగతి పిల్లలతో గడ్డి మొక్కలను పీకేఎస్తున్నావని అక్కడ పనిచేస్తున్న సిబ్బంది చెప్పిన మాటలు నమ్మి నన్ను తిట్టిందన్నారు. మెడికల్ లీవ్‌లో ఉన్న ప్రిన్సిపాల్ ఫోన్ చేసి పిల్లలతో గడ్డి మొక్కలు పీకిస్తున్నామంటూ దుర్భాషలాడుతూ భయంకరమైన తిట్టిందన్నారు. తనను రాజీనామా చేసి వెళ్ళిపో, లేకుంటే బాగుండదని హెచ్చరించదన్నారు. ప్రిన్సిపాల్ తిట్టడం వలనే హాస్టల్లో ఉన్న ఫినాయిల్ తాగి ఆత్మహత్య చేసుకోవాల్సివచ్చిందని ఆమె ఆవేద వ్యక్తం చేశారు. సీపీఐ నాయకులు మాట్లాడు ప్రిన్సిపాల్‌పై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సీపీఐ పట్టణ కార్యదర్శి బి.నారా యణ, దళితుల హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి ప్రభాకర్,మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి షమీం బేగం, ఖాదరు, వెంకట్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

జిల్లా ఎస్పీ, జేసీలను కలిసిన రాంకో ప్రతినిధులు

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : రాంకో సిమెంట్ పరిశ్రమ ప్రతినిధులు జిల్లా ఎస్పీ ఆదిరాజ సింగ్ రాణా, జెసి విష్ణు చరణ్‌ను గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. రాంకో కలవటాల యూనిట్ హెడ్ రెడ్డి నాగరాజు, అడ్మిన్ హెడ్ రామరాజులు నంద్యాలలోని జిల్లా ఎస్పీ కార్యాలయానికి వెళ్లి ఎస్పీ ఆదిరాజ్ రానా పుష్పగుచ్ఛాలు ఇచ్చి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. రాంకో పరిశ్రమ చుట్టుపక్కల గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి పనులు, సిఎస్ఆర్ నిధులు వినియోగంను అధికారుల తెలిపారు.

వరి పంట సాగుకు మైలేన పద్ధతులపై అవగాహన

విశాలాంధ్ర - ఆత్మకూరు రూరల్: ఆత్మకూరు మండలంలోని ఎస్ఎన్ తండా గ్రామంలోని వరి పంటపై మేలైన వ్యవసాయ పద్ధతుల్ని అవలం బించి రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సేంద్రీయ పద్ధతి ద్వారా పురుగు మందులు, ఎరువులు తగ్గించి తక్కువ ఖర్చుతో నాణ్యమైన దిగుబడి పొందవచ్చు అని తెలిపారు. ఈ పద్ధతుల ద్వారా పండించిన పంటను బహిరంగంగా మార్కెట్లో అధిక ధర పలుకుతాయి అని అన్నారు. మేలైన సాగు పద్ధతులతో పంట పండించే రైతు యొక్క ఉత్పత్తులను ప్రభుత్వం ద్వారా సర్టిఫికెట్ పొందే అవకాశం ఉంద న్నారు. గ్రామంలోని రైతులు అధిక సంఖ్యలో పాల్గొని పై పద్ధతుల ద్వారా వరి పంటను సాగు చేయుటకు పాల్గొనవలేనని తెలియజేయడం జరిగింది. ఇందులో గ్రామ సర్పంచ్, మండల వ్యసాయాధికారి, విఏఏ సిద్దాపూరం, జడ్‌బిఎన్ఎఫ్ సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు.

ఉద్యాన పంటల సాగుపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర - చాగలమర్రి : మండలంలోని కదిరి పురం తండా గ్రామంలో ఉపాధి హామీ పథకం ద్వారా ఉద్యానవన పంటల సాగుపై గురువారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీవో నిర్మల మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం కింద 350 ఎకరాల్లో ఉద్యాన పంటల సాగుకు గాను 146 ఎకరాలలో సాగుకు రైతులను గుర్తించామన్నారు. ఐదెకరాలలోపు సన్న చిన్న కారు రైతులకు 16 రకాల పండ్ల తోటల సాగుకు అవకాశం ఉందన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా వందశాతం సబ్సిడీతో రైతులు ఉద్యాన పంటలను సాగు చేసుకోవచ్చని వివరించారు. కార్యక్రమంలో ఉపాధి హామీ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

నంబర్ ప్లేట్‌లేని వాహనాలపై స్పెషల్ డ్రైవ్

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు నంద్యాల పట్టణంలో నంబర్ ప్లేట్ లేని వాహనాలపై గత రెండు రోజులుగా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించడం జరిగిందని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఇస్మాయిల్ తెలిపారు. నంద్యాల పట్టణ పరిధిలో ఈ డ్రైవ్ చేయడం జరిగిందని, నంబర్ ప్లేట్ లేని 52 మోటార్ సైకిళ్ళను సీజ్ చేసి మోటార్ వెహికల్ చట్టం ప్రకారం జరిమాన విధించడం జరిగింద న్నారు. అనంతరం సదరు వాహనానికి సంబంధించిన నంబర్ ప్లేట్ తెచ్చిన తర్వాత వాహన ధ్రువపత్రాలను పరిశీలించి, సంబంధిత వ్యక్తులకు అప్పగించడం జరిగిందని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ తెలిపారు.

బాలాచంద్ర సమతా విద్యానికేతన్ ఆధ్వర్యంలో..

విశాలాంధ్ర - నంద్యాల : రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన శిక్షా సప్తాహ్‌లో భాగంగా బాలాచంద్ర సమతా విద్యానికేతన్ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించినట్లు పాఠశాల కరస్పాండెంట్ బాల చంద్రుడు తెలిపారు. శిక్షా సప్తాహ్‌లో భాగంగా స్థానిక వనరులతో భావన సామగ్రి ప్రదర్శన, పునాది అభ్యసన, సంఖ్యాశాస్త్రం నైపుణ్యం, క్రీడాపోటీలు నిర్వహించడం, సాస్కృతిక కార్యక్రమాలు, సాంకేతిక నిపుణ్యాల దినోత్సవం, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు, సామాజిక భాగస్వామ్య దినోత్సవం తదితర కార్యక్రమాలను విద్యార్థులతో కలదని టీచర్లు కార్యక్రమంలో పాల్గొన్నట్లు ఆయన తెలిపారు.

కుష్టు వ్యాధి నిర్మూలనకు సహకరించాలి

విశాలాంధ్ర - చాగలమర్రి : కుష్టు వ్యాధి నిర్మూలనకు అందరు సహకరించాలని ముత్యాలపాడు వైద్యాధికారి తస్లీమా సుల్తానా కోరారు. మండలంలోని కదిరిపురం తాండా లో జరుగుచున్న కుష్టు వ్యాధి సర్వేను గురువారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అశకార్యకర్త, వాలంటీర్ ఇంటింటికి వచ్చి సర్వేచేయునపుడు శరీరముపై ఏదైనా స్పర్శ లేని మచ్చలు వుంటే ప్రజలందరం చూపించుకోవాలన్నారు. ఏదైనా కుష్టువ్యాధి కేసు నిర్ధారణ అయితే చికిత్స సక్రమంగా తీసుకుంటే ఏ దశలో ఉన్నా పూర్తిగా నయం అవుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి వెంకటేశ్వర్లు, సిహెచ్ఓ వాణి హెల్త్ అసిస్టెంట్ మనోహర్, అంగన్‌వాడి కార్యకర్త బాలకుళాయమ్మ, ఆశ కార్యకర్త సునీతలు పాల్గొన్నారు.

యువత సన్మార్గంలో నడవాలి : సీఐ

విశాలాంధ్ర - బనగానపల్లె: యువత సన్మార్గంలో నడవాలని, కష్టపడి ఉన్నత శిఖరాలను అధిరోహించి కలలను సాకారం చేసుకోవాలని సీఐ గంట సుబ్బారావు తెలిపారు. బనగానపల్లె పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు విద్యార్థులకు సామాజిక భద్రత అనే అంశంపై అవగాహన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు బానిస కావొద్దని, విలువైన జీవితాన్ని నాశనం చేసుకోవద్దని సూచించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుంటే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని తెలిపారు. తల్లిదండ్రులు, గురువుల గురించి వారి ప్రాధాన్యత గురించి విద్యార్థులకు చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బాబునాథ్, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ వి విజయ కుమారి, అధ్యాపకులు డాక్టర్ సూర్యనారాయణ రెడ్డి, ఉమామహేశ్వర్ రెడ్డి, డాక్టర్ సుధాకర్ రెడ్డి,డాక్టర్ వసుంధరమ్మ, డాక్టర్ మహమ్మద్ గౌస్, డాక్టర్ రామకృష్ణ, సీతమ్మ, కౌసల్య, రామన్న, నాగ తిమ్మయ్య, నాగరాజ రెడ్డి, రవికుమార్, నారాయణ, నాగరాజు, వహీదా విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

వీధి కుక్కల బారిన పడకుండా ప్రజలను కాపాడండి : సీపీఐ

విశాలాంధ్ర - నంద్యాల అర్బన్: పట్టణంలోని ప్రజలు వీధి కుక్కల, పిచ్చి కుక్కల బారిన పడకుండా మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. సీపీఐ పట్టణ కార్యదర్శి కె.ప్రసాద్ అధ్యక్షతన, జిల్లా సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్ నేతృత్వంలో ధర్నా నిర్వహించి మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ అంకిరెడ్డికి వినతి పత్రం అందజేశారు. ధర్నా కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు మాట్లాడుతూ నంద్యాల పట్టణంలోని 42 వార్డులలో వీధి కుక్కలు గుంపులు గుంపులుగా తిరుగుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ పిల్లలను, వృద్ధులను విచక్షణారహితంగా కరుస్తున్న నిమ్మకు నీరెత్తినట్లు మున్సిపల్ అధికారులు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. గతంలో అనేకమంది వీధి కుక్కల, పిచ్చి కుక్కల బారిన పడి ఆసుపత్రుల పాలయ్యారని, డంపు యార్డ్ దగ్గర కుక్కల వృద్ధి నియంత్రణ కేంద్రాన్ని మున్సిపల్ అధికారులు ఒక కోటి రూపాయలతో ప్రజాధనాన్ని ఖర్చు చేసినా, అది ఇప్పుడు నిరుపయోగంగా పడి ఉందని ఆరోపించారు. సమస్యలపై ధర్నా నిర్వహించి మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ అంకిరెడ్డికి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని అసిస్టెంట్ కమిషనర్ స్పందిస్తూ పది రోజులలో సమస్య పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. పది రోజులలో సమస్య పరిష్కారం కాకపోతే సీపీఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో నంద్యాల పట్టణంలోని ప్రజలను సమీకరణ చేసి మున్సిపల్ కార్యాలయానికి తాళాలు వేసి, మున్సిపల్ కౌన్సిల్‌ను అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి డి.శ్రీనివాసులు, డిహెచ్‌పిఎస్ జిల్లా కార్యదర్శి ప్రభాకర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ప్రతాప్, ధనుంజయ్, సీపీఐ గోస్పాడు మండల కార్యదర్శి హరినాథ్, సీపీఐ ఏఐటియుసి నాయకులు ఖలీల్, కరిముల్లా, హుస్సేన్ సా, దానం, కలాం, రహీం, సిద్ధయ్య, నాగ స్వామి, సుబ్బమ్మ, ఈశ్వరమ్మ, లక్ష్మీదేవి, వరాలు తదితరులు పాల్గొన్నారు.

చిన్నారి జాడ కోసం సీబీసీఐడీతో విచారణ జరిపించాలి

విశాలాంధ్ర - నంద్యాల : పగిడాల మండలం ముచ్చుమర్రి గ్రామంలో జరిగిన చిన్నారి వాసంతి జాడ కోసం సీబీసీఐడీతో విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ జిల్లా ఎస్పీ ఆదిరాజ్ సింగ్ రాణాకు డిమాండ్స్ వినతి పత్రం ఇవ్వడం జరిగిందని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి రజిత, అధ్యక్షురాలు లక్ష్మీదేవి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ షమీంబేగం, జిల్లా సహాయ కార్యదర్శి లక్ష్మీదేవి, జిల్లా ఉపాధ్యక్షురాలు ముర్తుజాబి, జిల్లా కోశాధికారి సుశీలమ్మ, జిల్లా నాయకురాలు ఈశ్వరమ్మ తెలిపారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా కమిటీ సమావేశం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు లక్ష్మీదేవి అధ్యక్ష వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర, జిల్లా వ్యాప్తంగా మహిళలపై దాడులు, హత్యాచారాలు జరుగుతున్నా మహిళా హెూంశాఖ మంత్రి వంగలపూడి అనిత ఇలాంటి వాటిపై చర్యలు చేపట్టడంలో పూర్తిగా వైఫల్యం చెందారని విమర్శించారు. నంద్యాల జిల్లా నందికొట్కూరు తాలూకాలోని ముచ్చుమర్రి గ్రామానికి చెందిన వాసంతి అనే 9సంవత్సర బాలిక అత్యాచారం, హత్య జరిగిందని తెలిసి 20 రోజులైనా పాప జాడ కని పట్టకలేకపోవడం పోలీసుల వైఫల్యమని, అధికారులు వెంటనే సిబి సిఐడి చేత విచారణ జరిపించి వాసంతి కుటుంబ సభ్యులకు న్యాయం చేసి నిందితులను కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు.

యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శిగా బత్తుల కృష్ణయ్య యాదవ్ నియామకం

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : యాదవ హక్కుల పోరా ట సమితి రాష్ట్ర కార్య దర్శిగా ఆళ్లగడ్డ నియోజకవర్గం దొర్నిపాడు మండల కేంద్రానికి చెందిన బత్తుల కృష్ణయ్య యాదవ్‌ను నియమించారు. రాష్ట్ర కార్య దర్శిగా బత్తుల కృష్ణయ్య యాదవ్‌ను నియమించడం పట్ల ఆళ్లగడ్డ నియోజకవర్గం యాదవులు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు అయ్యన్న యాదవ్ గురువారం బత్తుల కృష్ణయ్య యాదవ్‌ను రాష్ట్ర కార్యదర్శిగా నియమించినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. యాదవుల సంక్షేమము అభివృద్ధి ధ్యేయంగా యాదవ సంఘాన్ని గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు పటిష్ట పరచాలనే దృఢ సంకల్పంతో బత్తుల కృష్ణయ్య అహర్నిశలు కృషి చేస్తారన్న నమ్మకంతో రాష్ట్ర కార్యదర్శిగా ఆయనను నియమించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన రాష్ట్ర కార్యదర్శి బత్తుల కృష్ణయ్య యాదవ్ మాట్లాడుతూ యాదవులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందటానికి తన వంతు కృషి చేస్తానన్నారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయనన్నారు.

సమిష్టిగా గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందాం

విశాలాంధ్ర - బనగానపల్లె : సమిష్టిగా గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందామని మిట్టపల్లి, కాపులపల్లె గ్రామ సర్పంచ్ యడమ కంటి తులసి రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం నాడు మిట్టపల్లె గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ యడమ కంటి తులసి రెడ్డి, పంచాయతీ సెక్రెటరీ మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు వీధిలైట్లు, నీటి కుళాయిల గురించి సర్పంచ్ దృష్టికి తీసుకువెళ్లగా, వెంటనే వాటిని వేపించవలసిందిగా పంచాయతీ సెక్రెటరీకి ఆదేశాలు ఇచ్చారు. గ్రామంలో సమస్యలు పరిష్కరించుకొని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందామని కోరారు. ఈ కార్యక్రమంలో డిజిటల్ అసిస్టెంట్ విశ్వనాథ్ రెడ్డి, వడిసల రామ సుబ్బారెడ్డి, మహానంది రెడ్డి, గుండం హరికృష్ణ రెడ్డి, ఎన్.రామ సుబ్బారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, కుందం వెంకట సుబ్బారెడ్డి, గ్రామ వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

విద్యార్థులు ఇష్టపడి చదవాలి

విశాలాంధ్ర - ఆత్మకూరు రూరల్ : విద్యార్థులు కృషి పట్టుదల క్రమశిక్షణతో ఇష్టపడి చదవాలని జిల్లా విద్యాశాఖ అధికారి సుధాకర్ రెడ్డి అన్నారు. గురువారం నాడు వెంకటాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. పాఠశాల పరిసరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాలలో జరుగుతున్న శిక్షాసప్తాహ్ డే 4 విద్యా వారోత్సవాల్లో భాగంగా సాంస్కృతిక దినోత్సవంలో పాల్గొని విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు చూసి సంతోషపడి విద్యార్థులను అభినందించి రూ.3 వేల బహుమతిగా ఇవ్వటం జరిగింది. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చక్కటి క్రమశిక్షణతో విలువలతో కూడిన విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని, భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను విద్యార్థులు తెలుసుకోవాలని ఆయన అన్నారు. జిల్లా ప్రత్యామ్నాయ పాఠశాలల కోఆర్డినేటర్ రఘురామిరెడ్డి, ఆత్మకూరు మండల విద్యాశాఖ అధికారి బాలాజీ నాయక్, వెంకటాపురం జడ్పీ హైస్కూల్ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ, ఉపాధ్యాయులు జవహర్ నాయక్, దాదాపీరా, దాసు, శోభన్ బాబు నాయక్, ప్రదీప్ కుమార్, రాజానాయక్, కృష్ణుడు, పుష్పలత, స్నేహలత, సునితా సత్యవాణి, మంజువాణి, పద్మావతి పాల్గొన్నారు.

అప్కాస్ ఉద్యోగులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఏంటీఏస్ అమలు చేయాలి

ఆప్కాస్ కార్మికుల జీవితాలు అగమ్య గోచరంగా మారాయి అన్నారు.

విశాలాంధ్ర - పాములపాడు : రాష్ట్ర వ్యాప్తంగా మోడల్ స్కూల్ ఆదర్శ పాఠశాల వసతి గృహాల్లో పనిచేస్తున్న ఆప్కాస్, డైలీ వెజ్ వార్డెన్స్,వర్కర్స్‌కి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింప చేసి ఎంటీఎస్ అమలు చేయాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఎం.రమేష్ బాబు ప్రభుత్వాన్ని కోరారు. గురువారం హాస్టల్ అప్కాస్ కార్మికులతో కలిసి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ సంస్థల్లో పని చేసే ఔట్సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనాలు లేక సంక్షేమ పథకాలు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, 2 లక్షల మంది ఔట్ సోర్సింగ్ కార్మికులకు అన్యాయం జరుగుతుందన్నారు. గత ఐదేళ్ల పాలనలో ఆప్కాస్ కార్మికుల జీవితాలు అగమ్య గోచరంగా మారాయి అన్నారు. ఆదర్శ పాఠశాల వసతి గృహాలు పనిచేస్తున్న మహిళా కార్మికులు 24 గంటల పాటు పనిచేస్తే కనీస వేతనాలు ఇవ్వడం లేదన్నారు. మహిళ కార్మికులకు ఏంటీఏస్ అమలు చేయక పోవడంతో గత ప్రభుత్వంలో ఆందోళనలు నిర్వహించారని వారు గుర్తు చేశారు. గతంలో ఏంటీఏస్ అమలు చేసే వారన్నారు సుప్రీం కోర్ట్ ఏంటీఏస్ ను ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు అమలు చేయాలనీ చెప్పిందన్నారు. తక్షణమే అప్కాస్ వర్కర్స్‌కి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేసి, ఏంటిఎస్ అమలు చేసేలా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి న్యాయం చేయాలనీ వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎపి మోడల్ స్కూల్ హాస్టల్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు శ్యామలమ్మ, రూపదేవి, గోవిందమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పథకంలో అధికారి చేతి వాటం

- సారు కాలు కదిపితే ఫీల్డ్ అసిస్టెంట్లు ఖర్చులు భరించాల్సిందే..
- వైసీపీ ప్రభుత్వ హయంలో చెలరేగిన అధికారి



విశాలాంధ్ర - డోన్ రూరల్: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఏపీఓగా పని చేసి ఇటీవల కర్నూలు జిల్లా కోడుమూరుకు బదిలీ అయిన మోదిన్ బాష చేతివాటం ఆలస్యంగా వెలుగు చూసింది. గత వైసీపీ ప్రభుత్వంలో ఏపిఓగా విధులు నిర్వహించిన మోదిన్ బాష భారీగా అవకతవకలకు పాల్పడినట్లు తెలుస్తోంది. 2022-2023 ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ బృందం చేసిన తనిఖీలలో బయట పడింది. ఈనెల నాలుగో తేదీ శ్రీ శక్తి భవనం నందు బహిరంగ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డిస్ట్రిక్ రీసోర్స్ పర్సన్‌కు పలు పిర్యాదులు అందాయి. ఈ కోవలోనే చనుగొండ్ల గ్రామ సర్పంచ్ మరియు గ్రామస్తులు ఏపిఓ మోదీన్ బాష ఫీల్డ్ అసిస్టెంట్‌లు చేసిన అవకతవకలపై ఉన్నతాధికారులకు పలు పిర్యాదులు అందాయి. చనుగొండ్ల ఫీల్డ్ అసిస్టెంట్‌కు పెళ్లి అయి వేరే గ్రామానికి వెళ్లినా కూడా దాదాపు 8 నెలల జీతం చెల్లింపులు జరిపినట్టు మోదిన్ బాషపై చనుగొండ్ల గ్రామ సర్పంచ్, గ్రామస్తులు ఉన్నతా ధికారులకు చేసిన పిర్యాదులో తెలి పారు. పనికి వచ్చినా రాకున్నా మస్టర్ వేయడం, కొలతల వంటి విషయాలపై 25 గ్రామ పంచాయతీలలో భారీ అవి నీతి జరిగిందని అరోపణలు వెల్లు వెత్తుతు న్నాయి. ఒక్క చనుగొండ్ల ఫీల్డ్ అసిస్టెంట్ జీతం విషయం లోనే దాదాపు లక్ష రూపాయలు ప్రభుత్వ సొమ్ము ను తమ అతి తెలివి తేటలతో దుర్వి నియోగం చేసినట్లు చెబుతు న్నారు. ఏపీఓకు కర్నూలు నుంచి డోన్‌కు రావాలన్న పోవా లన్న చార్జీలు టెక్నికల్ అసిస్టెంట్లు పెట్టాల్సిందే అని కార్యాలయంలో పలువురు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు అవినీతికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

జనసేన క్రియాశీల సభ్యత్వ నమోదు

విశాలాంధ్ర - చాగలమర్రి : డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఆళ్లగడ్డ నియోజకవర్గ జనసేన నాయకులు ఇరిగెల రాంపుల్లారెడ్డి, ఇరిగెల సూర్య నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం చాగలమర్రి పట్టణంలో క్రియాశీల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జనసేన నాయకులు సుబ్బయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. జనసేన సభ్యత్వ నమోదు పొందిన వారికి కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. జనసేన నాయకులు అబ్దుల్లా, ముల్లా షబ్బీర్, లింగారెడ్డి పాల్గొన్నారు.

మంత్రి బీసీ సహకారంతో తాగునీటి సౌకర్యం

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థు ల కోసం రాష్ట్ర రహదారులు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆర్థిక సహకారంతో సీనియర్ నాయకులు ఐవి పక్కీర రెడ్డి ఆధ్వర్యంలో కొత్త బోరు వేయించి తాగునీటి సౌకర్యాన్ని కల్పించారు. గురువారం ఐవీ పక్కీర రెడ్డి కళాశాల యందు తాగునీటి పథకాన్ని నాయకులు, కళాశాల ప్రిన్సిపాల్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రమంత్రి బీసీ జనార్దన్ రెడ్డి చేయుతతో కళాశాలలో కొత్తగా బోరు తోపాటు విద్యుత్ మోటార్ బిగించి విద్యార్థులకు తాగునీటిని అందిస్తున్నట్లు తెలిపారు. కళాశాలలో విద్యార్థులు తాగునీరు లేక ఇబ్బంది పడుతున్నట్లు తమ దృష్టికి స్థానిక నాయకులతో కలిసి ప్రిన్సిపాల్, అధ్యాపకులు, తీసుకువచ్చారని తను మంత్రి దృష్టికి తీసుకుపోయానని తెలిపారు. రాష్ట్ర మంత్రి బీసీ వెంటనే స్పందించి లక్షన్నర రూపాయలుసొంత నిధులు వెచ్చించి కొత్త బోరు, విద్యుత్ మోటార్ విద్యుత్ సౌకర్యం కల్పించి తాగునీటి సౌకర్యం కల్పించి సమస్యను తీర్చారన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు వీఆర్ లక్ష్మిరెడ్డి, తెలుగు యువత అధ్యక్షులు గొంగటి హుసేన్ రెడ్డి, పులి ప్రకాష్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, ఉలవల నరసింహులు, కె.భాస్కర్ రెడ్డి, తోట శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రిజర్వాయర్‌కు నీటిని విడుదల చేయాలి

విశాలాంధ్ర - వెలుగోడు : తెలుగంగ ప్రాజెక్టులో భాగమైన ఎన్టీఆర్ జలాశయంనకు నీటిని విడుదల చేయాలని వెలుగోడు మండల రైతులు కోరుతున్నారు. శ్రీశైలం ప్రాజెక్టునకు జూరాల ప్రాజెక్టు నుంచి భారీ స్థాయిలో వరద నీరు వచ్చి చేరుతుంది. జూరాల నుంచి 1,93 వేల క్యూసెక్కుల నీరు శ్రీశైలానికి వస్తుంది. మరో నాలుగు రోజుల్లో శ్రీశైలం ప్రాజెక్టు నిండే అవకాశం ఉంది ప్రస్తుతము శ్రీశైలం ప్రాజెక్టు నందు 852.5 అడుగుల నీటిమట్టంతో 85.75 టీఎంసీల నీరు వచ్చి చేరింది. వెలుగోడు ఎన్టీఆర్ జలాశయం నందు ప్రస్తుతము ఒక టీఎంసీ నీరు నిల్వ ఉన్నట్లు తెలుగు గంగ అధికారులు తెలిపారు. పోతిరెడ్డిపాడు ప్రాజెక్టు గేట్లు ఎత్తి వెలుగోడు రిజర్వాయర్‌కు నీటిని విడుదల చేయాలని రైతులు కోరుతున్నారు. శ్రీశైలం శాసనసభ్యులు బుడ్డా రాజశేఖర్ రెడ్డి వెలుగోడు రిజర్వాయర్‌కు నీటిని విడుదల చేయడం కోసం రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి దృష్టికి తీసుకుపోయినట్లు వెలుగోడు మండలం టిడిపి మండల అధ్యక్షులు శేషి రెడ్డి తెలిపారు.

ఫైళ్ల దగ్గం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర -నంద్యాల : మదనపల్లి ప్రభుత్వ కార్యాలయంలో ఫైలు దగ్ధం చేయడాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా పరిగణించాలని, అలాంటి వారిని తీవ్రంగా శిక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ చింతల మోహన్ రావు డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను కప్పిపుచ్చుకోవడానికే గత ప్రభుత్వంలో ఉన్న పెద్దలు ఇలాంటి సంఘటనలకు ప్రోత్సహిస్తూ, విచక్షణాంహితంగా పాల్పడుతున్నార న్నారు. ప్రభుత్వం వారిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకొని చట్టం ద్వారా శిక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ చింతల మోహన్ రావు, రాష్ట్ర అధికార ప్రతినిధి ఊకట్టు వాసు తదితరులు పాల్గొన్నారు.

LOSS OF DOCUMENT

Lost of my Original Register Document bearing register Document No: 4556/1999 of Sub Register Office (SRO), Nandyal has been lost by me while I was traveling by bike from Sai Baba nagar, Nandyal to APSPDCL Office, Nandyal on 23/01/2024. If any one founded send to KHAJI NOOR AHAMMAD, H No. 8-7-137/1, Saddam Colony, Allagadda Town, Nandyal District. Contact No. 6309641162

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 26, జూలై 2024

అశోక్ స్టడీస్ సర్కిల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి : ఏఐవైఎఫ్

విశాలాంధ్ర బ్యూరో – కర్నూలు : నగరంలోని వాల్మార్ట్ పక్కన రేకుల షెడ్డులో ఎలాంటి మౌలిక వసతులు లేకుండా దాదాపు 500 మందిని నిరుద్యోగులను ఇరికించి కూర్చోబెట్టి తరగతులు బోధిస్తూ లక్షల రూపాయలు ఫీజులు దండుకుంటూ కనీస మౌలిక వసతులైన లివాష్ రూమ్, మంచి వెలుతురులి లిమధ్యాహ్న సమయంలో భోజనం చేసే వీలైన హాల్, ఇలాంటి సౌకర్యాలు కల్పించలేని లిఅశోక్ స్టడీ సర్కిల్లి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాసులు, నగర కార్యదర్శి బీసన్నలి డిమాండ్ చేశారు. గురువారం సీఆర్ భవన్ జరిగిన ఏఐవైఎఫ్ ముఖ్య నాయకుల సమావేశంలో వారు మాట్లాడుతూ దాదాపు 6 సంవత్సరాల తర్వాత డిఎస్సి నోటిఫికేషన్ రావడంతో నిరుద్యోగులు కోచింగ్ సెంట ర్లకు పరుగులు తీయడంతో ఇదే అదునుగా తీసుకున్న అశోక్ స్టడీ సర్కిల్ యాజమాన్యం రూ.14వేల నుండి రూ.16 వేల వరకు ఫీజులు వసూలు చేస్తూ, నిరుద్యోగులకు కనీస మౌలిక వసతులు కల్పించడం లేదన్నారు. ఉదయం 9 గంటల సాయంత్రం 6 గంటల వరకు క్లాసులు నిర్వహిస్తున్నారని, ఇన్ని గంటలు కోచింగ్ సెంటర్లో ఉన్న వారికి కనీస మౌలిక సదుపాయాలైన టాయిలెట్ సౌకర్యం లేకపోవడంతో అక్కడ కోచింగ్ తీసుకునే మహిళలు నీళ్లు తాగితే వాష్ రూమ్‌కి వెళ్లాల్సి వస్తుందన్నారు. నీళ్ల తాగ కుండా గంటల తరబడి కోచింగ్ తరగతులు వింటూ రక్తహీ నత లాంటి ఆరోగ్య సమస్యలు ఏర్పడే పరిస్థితి వచ్చిందన్నారు. అశోక్ స్టడీ సర్కిల్ యాజమాన్యానికి ఫీజుపైన ఉన్న మక్కువ మౌలిక వసతులు కల్పించడంపైన లేకపోవడం సిగ్గుచేటు అన్నారు. నిరుద్యోగులను కించపరిచే విధంగా అశోక స్టడీ సర్కిల్ యాజమాన్యం ప్రవర్తన ఉందన్నారు. ఏఐవైఎఫ్ నగర నాయకులు చంటి, సురేంద్ర యాదవ్, కాశీం, రాజశేఖర్, శివ, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారిన కేసీ కెనాల్ కట్ట

విశాలాంధ్ర -కర్నూలు సిటీ: జిల్లా కేంద్రంలోని కేసీ కెనాల్ కాలువ కట్ట రాత్రిపూట అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారిపోయింది. 2009 ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో చిన్ననీటి పారుదల శాఖ మంత్రి టీజీ వెంకటేష్ హయాంలో కేసీ కెనాల్ రక్షణ కొరకు కెనాల్‌కు ఇరువైపులా సీసీ రోడ్లు, విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశారు. కర్నూలు నుంచి కలెక్టరేట్ మీదుగా గుత్తి, నంద్యాల, నందికొట్కూరుకు రాకపోకలు నిత్యం ఈ రహదారి నుంచి కొనసాగుతున్నాయి. అయితే ఈ రహదారిపై రద్దీని తగ్గించేందుకు అయప్పస్వామి టెంపుల్ సమీపంలో కేసీ కెనాల్‌పై లక్ష్మీ నగర్, శ్రీరామ్ నగర్, మద్దూర్ నగర్, గణేష్ నగర్, ఎల్‌బీజీ నగర్, నంద్యాల చెక్‌పోస్ట్ వరకు అత్యవసర రహదారిగా దీన్ని గుర్తించి అప్పటి ప్రభుత్వం మరో బ్రిడ్జిని నిర్మించింది. అప్పటి నుంచి కొన్ని సంవత్సరాలు విద్యుత్ దీపాలు వెలిగాయి. తర్వాత వైసీపీ ప్రభుత్వం వచ్చాక స్థానిక ప్రజాప్రతినిధులు, నగరపాలక సంస్థ అధికారులు పట్టించుకోకపోవడం వలన వినాయకుడి ఘాట్ నుంచి జోహారాపురం వరకు కేసీ కెనాల్ ఇరువైపులా విద్యుత్ దీపాల్లో వెలుగు లేక చీకటిగా మారిపోయింది. ఇదే మందుబాబులకు, వ్యభిచారానికి అడ్డగా మారింది. కేసీ కెనాల్ ఇరువైపులా ఉన్న స్థానికులతో పాటు ఇటువైపుగా కాలనీలకు వెళ్లే ప్రజలు నిత్యం రాకపోకలు కొనసాగిస్తున్నారు. రాత్రి వేళల్లో ఇటువైపుగా మహిళలు వెళ్లాలంటే భయంతో వణుకుతున్నారు. కెనాల్ వెంట దోపిడీలు, వ్యభిచారం నిత్యకృత్యంగా మారాయి. ఇటువైపుగా వెళుతున్న పాధాచారులతోపాటు ద్విచక్ర వాహనదారులను అడ్డగించి, దాడిచేసి వారి వద్ద నుంచి విలువైన వస్తువులను దొంగలు దోచుకుంటున్నారు. ఇది శివారు ప్రాంతాల్లోనూ, మారుమూల ప్రాంతాల్లోనూ జరగడం లేదు. కేవలం కూత వేటు దూరంలో ఉన్న జిల్లా కలెక్టరేట్, 3వ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జరుగుతుండడం పట్ల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కేసీ కెనాల్ వెంట పోలీసుల గస్తి లేకపోవడం, విద్యుత్ దీపాలు వెలగకపోవడం వంటి కారణంగా వ్యభిచారులు, మందు బాబులు పెట్రేగిపోతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. విద్యార్థినీల తోపాటు ఇతర పనుల మీద బయటకు వెళ్లిన మహిళలు రాత్రి 7 తర్వాత ఇండ్లకు చేరుకోవాలంటే భయంతో వణికి పోతున్నారు. ఎప్పుడు ఏం జరుగుతుందోనన్న భయంతోనే రాకపోకలు కొనసాగిస్తున్నారు. ఇటువైపుగా వెళుతున్న వారిపై జరిగిన దాడి ఘటనలపై మూడో పట్టణ పోలీస్ స్టేషన్లో సైతం బాధితులు ఫిర్యాదులు చేసిన సంఘటనలు కోకొల్లలు. ఇంతజరుగుతున్న పోలీసులు గస్తీ పెంచి చర్యలు తీసుకోకపోవడం అనుమానాలకు తావిస్తుందని ప్రజలు వాపోతున్నారు. రెండు, మూడేళ్లుగా దీపాలు వెలగక పోయినా నగర పాలక సంస్థ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా నగరపాలక సంస్థ అధికారులు, మూడో పట్టణ పోలీసులు చర్యలు తీసుకొని కార్యక్రమాలకు అడ్డుకట్ట వేయాలని కోరుతున్నారు.

తుంగభద్ర నదీ తీర గ్రామాల ప్రజలు
అప్రమత్తంగా ఉండాలి



విశాలాంధ్ర బ్యూరో – కర్నూలు : ఇటీవల అధిక వర్షాలు కురుస్తున్న కారణంగా తుంగభద్ర డ్యాం లోకి 1,50,000 క్యూసెక్కుల ఇన్ఫ్లో వస్తున్నాయని, డ్యాం నుండి దిగువకు సుమారు లక్ష క్యూసెక్కుల నీళ్ల వదలడం జరిగిందని, తుంగభద్ర నదీ తీరంలో ఉండే గ్రామాల ప్రజలు, లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాష ఒక ప్రకటనలో ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సంబంధిత అధికారులు ఈ విషయాన్ని ప్రజలకు తెలియచేసి వారు జాగ్రత్తగా ఉండేలా అప్రమత్తం చేయాలని, తగిన ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అదేశించారు.

సంక్షిప్త సమాచారం

పూర్తిస్థాయిలో నిండిన తుంగభద్ర జలాశయం

విశాలాంధ్ర -హెరాళగుంద : కర్ణాటక రాష్ట్రంలోని హెూస్పేట్ తుంగభద్ర డ్యాం గురువారం పూర్తిస్థాయిలో నిండింది. జలాశయం నీటి మట్టం 1633అడుగులు గాను 16 32 అడుగుల నీరు జలాశయంలో చేరాయి. జలాశయంలో 105 టీఎంసీలు నీరు నిల్వ ఉండాల్సి ఉండగా ఇప్పటికీ 103టిఎంసిల నిలువ ఉన్నాయి. జలాశయానికి ఇన్‌ఫ్లో 97 వేల క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతున్నాయి గురువారం తుంగభద్ర బోర్డ్ కార్యదర్శి ఓఆర్కే రెడ్డి 22 గేట్లను రెండు అడుగుల మేర ఎత్తి తుంగభద్రా నదికి 69,817 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు వరద నీటితో తుంగభద్ర జలాశయం నిండుకుండలా ఉంది కొత్త నీరు జలాశయంకి చేరడంతో, ప్రజలు భారీ స్థాయిలో తరలి వెళ్లి తిలకిస్తున్నారు.

వ్యవసాయ పనులు చేస్తూ వృషభం హఠన్మరణం

విశాలాంధ్ర - మద్దికెర : మండల పరిధిలోని ఎం.అగ్రహారం గ్రామంలో గురువారం రైతు బండారు రాముడు పొలంలో వ్యవసాయ పనులు చేస్తుండగా అకస్మాత్తుగా వృషభం మరణించడం జరిగిందని రైతు ఆవేదన వ్యక్తపరిచారు. ఎద్దు చనిపోవడం వలన రైతుకు రూ.80 వేల నుండి లక్ష రూపాయల వరకు నష్టం వాటిల్లిందని ప్రభుత్వం రైతును అన్ని విధాలుగా ఆదుకోవాలని సాటి రైతులు కోరారు.

రైతులకు ప్రభుత్వ బీమా అందజేస్తాము

విశాలాంధ్ర -కల్లూరు : కౌలు కార్డు కలిగిన రైతులకు ప్రభుత్వ బీమా అందజేస్తామని ఏవో మాధురి తెలిపారు. ఈ మేరకు మండల పరిధిలోని ఉలిందకొండ గ్రామంలో గురువారం కౌలు రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాధురి మాట్లాడుతూ వంట పొలాలను కౌలుకు తీసుకొని సాగు చేసుకునే రైతులు తప్పనిసరిగా కార్డులు పొందాలని వాటి ద్వారా అనేక ప్రయోజనాలు ఉన్నాయని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కోట్ల నిధులు వేచించి కౌలుదారుల సంక్షేమం కోసం పాటుపడుతుందని తెలిపారు. అర్హులైన రైతులు అందరూ సకాలంలో కార్డులు పొంది ప్రభుత్వాల అందించే సహకారాలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ ప్రవీణ్ వీఆర్వో రామాంజనేయులు, వీఏ సంధ్య, విహెచ్ఏ తనుజ, గ్రామ టీడీపీ నాయకులు సివి రమణ, కౌలు రైతులు సుబ్బరాయుడు, ప్రభాకర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, శేఖర్, చిన్నమద్దయ్య, తిమ్మన్న, ఎల్లప్ప, శ్రీకాంత్, విక్రమ్, మధు, కిరణ్, షేక్షావలి, సివి రమణ తదితరులు పాల్గొన్నారు.

వేతన సవరణ కమిటీకి చైర్మన్ నియమించాలి

విశాలాంధ్ర – ఆదోని రూరల్: వేతన సవరణ కమిటీకి చైర్మన్‌ను నియమించాలని ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిలర్ వీర చంద్ర యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు రమేష్ నాయుడు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. గురు వారం ఎస్టీయూ ప్రాంతీయ కార్యాలయంలో పట్టణ కోశాధికారి జంబు లయ్య అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో ఉద్యోగు లను, ఉపాధ్యాయులను ఆర్థికంగా ఇబ్బందులు పెట్టిందని విద్యారంగ సమస్యలు పరిష్కరించడానికి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వం ఉపాధ్యాయులకు రావలసిన కరువు బత్యం బకాయిలు, సరెండర్ లీవ్‌లకు సంబంధించిన సొమ్ము, పిఆర్సి బకాయిలు, ఏపీజిఎల్ఐ, జిపిఎఫ్ రుణాలు, పండుగ అడ్వాన్సులు రావలసిన సొమ్మును గత ప్రభుత్వం దారి మళ్ళించిందని వాపోయారు. ఉద్యోగుల సహనంతో ఓర్చుకొని ఎన్నికల సమయంలో వైసీపీ పార్టీకి తగిన గుణపాఠం చెప్పామన్నారు.కూటమి ప్రభుత్వంపై ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారన్నారు. ఈ సమావేశంలో ఎస్టియు ఆదోని పట్టణ శాఖ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు రవి, భీమరాజు, వీరేష్, గంగానాయక్, వెంకట్రామిరెడ్డి, శ్రీరాములు, జయరాముడు, నిరంజన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పందిరి బీరకాయ రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి : ఏపీ రైతు సంఘం

విశాలాంధ్ర-ఆలూరు : ఆలూరు మండలం పందిరి బీర రైతులు చాలా ప్రాంతాల్లో వేశారు. ఈ బీరకాయకు పెట్టుబడి ఒక ఎకరానికి ఒక లక్ష రూపాయలు దాక వస్తుంది. కానీ ఇప్పుడు మార్కెట్లో ఒక కిలో రూ.6.50 పైసల ప్రకారం ధర ఉన్నది. రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఒక ఎకరానికి లక్ష రూపాయలు పెట్టుబడి పెడితే కేవలం ఒక ఎకరానికి 65 వేలు మాత్రమే డబ్బులు వస్తున్నాయి. తక్షణమే ఈ బీర రైతులను ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె.జగన్నాథం, కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి బి.తిమ్మయ్య తెలియజేశారు. గురువారం ఆలూరు మండలం పెద్ద హెూతూరు గ్రామంలో ఉన్న పొలాన్ని వారు సందర్శించారు. ఆ పొలంలో ఉన్న రైతును గోపాల్, లక్ష్మీ రైతులను అడిగారు. ఒక్క ఎకరానికి లక్ష రూపాయలు చొప్పున తాము ఐదు ఎకరాల్లో పంట పెట్టామని చెప్పారు. ఈ బీరకాయకు ఐదు ఎకరాలకు రూ.5 చొప్పున అంటే ఒక ఎకరానికి ఒక లక్ష రూపాయల చొప్పున పెట్టుబడి అయిందని చెప్పారు. కానీ ఒక ఎకరానికి రూ.35 వేల నష్టపోతున్నామని రైతులు తెలిపారు. ఇంత జరుగుతున్నా రైతు భరోసా కేంద్రాల్లో ఉన్నటువంటి వ్యవసాయ అధికారులు కానీ, లేదా మండల స్థాయిలో ఉన్న వ్యవసాయ అధికారులుగాని రైతులను పరామర్శించి వారికి భరోసా ఇవ్వడం లేదని, తక్షణమే బీరకాయ రైతుల ను ఆదుకోవాలని రైతు సంఘం తరుపున డిమాండ్ చేశారు. పెట్టుబడి పెట్టిన పంటకు కనీసం పెట్టుబడి డబ్బులు రావడం లేదని, రైతులు అప్పుల పాలవుతు న్నారన్నారు. ప్రభుత్వాలు, పాలకులు ఎంతమంది మారిన రైతులను పట్టించుకోవడం లేదని, తక్షణమే ఈ పందిరి బీరకాయ రైతులు ఆదుకోవాలని ఒక కిలో 20 రూపాల ప్రకారం ధర వచ్చే విధంగా వ్యవసాయ అధికారులు, రెవెన్యూ అధికారులు చొరవ తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

'సింధు'కు సీటు ఇచ్చారు

:: విశాలాంధ్ర శీర్షికకు స్పందన ::

విశాలాంధ్ర -గోనెగండ్ల : 'చదువుకోవాలని ఆశ ఉంది' అనే విశాలాంధ్ర శీర్షిక కథనంతో జిల్లా ఆధికారులు స్పందించి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో బోయ సింధుకు సీటు కేటాయించారు. గురువారం మండల పరిధిలోని చిన్నమర్రివీడు గ్రామానికి మండల విద్యాశాఖ అధికారులు నీలకంఠ, గొల్ల రామాంజనేయులు వెళ్లి అక్కడ ఉన్న స్కూల్ హెడ్ మాస్టర్ స్వర్ణలతతో మాట్లాడి బోయ సింధు గురించి ఆరా తీశారు. గ్రామంలో పెద్ద మనుషులతో పాటు బోయ సింధు తల్లిదండ్రులు బోయ పార్వతి, బోయ గోవిందు, మాట్లాడి బోయ సింధుకు చదువుకోవాలని అశ ఉందని తండ్రి బోయ గోవిందు తెలిపారు. మేము వలసలకు ఎక్కువ వెళుతామని, గ్రామంలో బోయ సింధును చూసుకోవడానికి ఎవరులేక పోవడంతో తాము వెళ్లలేదని, ఇక్కడే కూలీ పని చేసుకుంటే గిట్టు బాటు కావడం లేదని తెలిపారు.. ఇక్కడ ఇచ్చే కూలీ తిన్నడానికే సరిపోతుందని, తాము చదివించలేకనే తమతో పాటు కూలీ పనికి తీసుక పోతున్నా మన్నారు. సమాజంలో బాలికలపై ఎక్కువ అత్యా చారాలు, దాడులు జరుగుతున్నాయని, సింధుకు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం లో సీటు కల్పిస్తే చదివించాలని బోయ గోవిందు కోరారు. అందుకు స్పందించి వేంటనే జిల్లా కలెక్టర్, జిల్లా డీఈవో, జిల్లా ఏడీ, మేరకు పాఠశాలలో సీటు కేటాయించారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో జిల్లా విద్యాశాఖ అధికారి సామ్యేల్, మండల విద్యాశాఖ అధికారులు నీలకంఠ, గొల్ల రామాంజనేయులు, ఉప ప్రిన్సిపాల్ రమాదేవి ఆధ్వర్యంలో బోయ సింధును కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో చేర్చుకున్నారు. ఏడీ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్, జిల్లా డీఈవో, మండల విద్యాశాఖ అధికారులు, జర్నలిస్టులకు ధన్యవాదాలు తెలిపారు.

భారత్ క్రీడాకారులకు మద్దతుగా ర్యాలీ
పతకాల ఆశతో ఉన్నాం : టీజీ

విశాలాంధ్ర బ్యూరో – కర్నూలు: ప్యారిస్ ఒలంపిక్స్‌లో భారత క్రీడాకారులు సత్తా చాటి భారతావనికి వన్నె తెస్తారని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. గురువారం స్పోర్ట్స్ అథారిటీ అవుట్ డోర్ స్టేడియం ర్యాలీ ప్రారంభ కార్యక్రమంలో టీజీ వెంకటేష్‌తోపాటు జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు బొల్లవరం రామాంజనేయులు తదితరులు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా టీజీ వెంకటేష్ మాట్లాడుతూ దేశ క్రీడా రంగానికి మరిన్ని నిధులు కేటాయించాల్సిన అవసరంట్ ఉందన్నారు. ఎక్కడైతే క్రీడలు, కళలు, వికసిస్తాయో అక్కడే శాంతి సమగ్రత సౌభ్రాతృత్వం ఉంటుందన్నారు. భారత ఒలంపియన్లకు మద్దతుగా క్రీడా సంఘాలు, క్రీడాకారులు, క్రీడా శ్రేయోభిలాషులు ర్యాలీ చేయడం హర్షనీయమన్నారు. స్టేడియం నుంచి ప్రారంభమైన ర్యాలీ స్టేట్ బ్యాంక్ సర్కిల్, చిన్న పార్క్, కోట్ల సర్కిల్, కోర్ట్ కళాశాల మీదుగా కొండారెడ్డి బురుజు వరకు సాగింది, ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో క్రీడా సంఘ ప్రతినిధులు హర్షవర్ధన్, నాగరత్నమయ్య, వంశీ నవీన్, గుడిపల్లి సురేందర్, జాఫర్ మున్నా, షేక్షావలి, శ్రీనివాసులు, విజయ కుమార్, వేణుగోపాల్, ప్రసాద్, ఎంఎండి బాష, పరుశురాం, ప్రభాకర్, షకీల్, నవి సాహెబ్, జాకీర్, మధు, చిన్న సుంకన్న, ప్రతాప్ లతోపాటు డిఎస్ఎ సాయి సెంటర్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

బాలుర వసతి గృహంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర – ఆస్పరి : మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహం సమస్యలకు నిలయంగా మారిందని, విద్యార్థుల సమస్యలను సంక్షేమ శాఖ అధికారులు పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు శరత్ కుమార్ డిమాండ్ చేశారు. గురువారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని బాలుర వసతి గృహం విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతి గృహంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో జిల్లా సాంఘిక సంక్షేమ అధికారులు ఘోరంగా విఫలం చెందాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. వసతి గృహానికి గత కొన్నేళ్ల నుంచి ఇంచార్జ్‌గా, ఇతర వసతి గృహ వార్డెన్‌లకు అదనపు బాధ్యతలు అప్పజెప్పు, విద్యార్థులకు సమస్య వస్తే చెప్పుకునేందుకు వార్డెన్ కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. వసతి గృహంలో మౌలిక సదుపాయాలు కరువయ్యాయని, మరీ ముఖ్యంగా మరుగుదొడ్లు శిథిలావస్థకు చేరుకున్నాయని, వాటికి మరమ్మత్తులు చేయించడం లేదన్నారు. వసతిగృహానికి అవసర మైన కుక్,కమాటి, వాచ్మెన్,ట్యూటర్లు కూడా లేరని, దీంతో విద్యార్థులే వివిధ సందర్భాల్లో ఆ పాత్రలు పోషించి, కాలం వెలదీస్తున్నారని అన్నారు. తక్షణమే జిల్లా ఉన్నతాధికారులు స్పందించి మండల కేంద్రంలో ఉన్న బాలుర బాలికల వసతిగృహాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఈశ్వర్, మండల నాయకులు అశోక్,నరేష్,బాబు, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

రావి ఆకుపై దేశ నాయకుల చిత్రం

విశాలాంధ్ర – ఆదోని : జూలై 26న కార్గిల్ విజయ్ దివాస్ సందర్భంగా అలసందగుత్తి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థిని తలారి నిఖిత రావి ఆకుపై దేశ సైనికులు మన త్రివర్ణ పతాకాన్ని అద్భుతంగా కత్తిరించి, చిత్రాన్ని తయారు చేసింది. కార్గిల్ యుద్ధంలో ప్రాణాలర్పించిన మన దేశ సైనికులను స్మరించుకునేందుకు ఈ చిత్రాన్ని చేసినట్లు నిఖిత తెలిపింది. డ్రాయింగ్ ఉపాధ్యాయుడు ఎన్.కీర ప్రత్యేక శిక్షణతో ఈ చిత్రాన్ని చేసినట్లు విద్యార్థిని తెలిపింది. చిత్రాన్ని చూసి ప్రధానోపాధ్యాయురాలు గిరిజాదేవి, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు విద్యార్థిని అభినందించారు.

ఏపీలో మొదటి సీఏపీఏ ఐవీఎం బేబీ

విశాలాంధ్ర-కర్నూలు: ప్రముఖ సంతాన సాఫల్య కేంద్రం అయిన ఒయాసిస్ ఫెర్టిలిటీ బుధవారం జరిగిన రెండు వేడుకలను సంస్థ ప్రతినిధులు ప్రకటించారు. ఏపీలో మొదటి సీఏపీఏ ఐవీఎం బేబీ జననం, సంతాన సాఫల్యం చికిత్స, సంరక్షణ ముఖ్యమైన మైలురాయిని సూచిస్తూ బేబీ షవర్ కార్యక్రమం ఘనంగా నిర్వహించామన్నారు. తల్లిదండ్రులకు వారి ప్రయాణంలో అధునాతన సాంకేతిక చికిత్సలు, అవసరమైన మద్దతును అందిస్తోందన్నారు. సాఫల్య సంరక్షణలో ముందంజలో భాగంగాఒయాసిస్ ఫెర్టిలిటీ కేంద్రంప్రీఇంప్లాంటేషన్ జెనె టిక్ టెస్టింగ్ ఫర్ అనూప్లోయిడీస్ కోసం వంటి అధునాతన చికిత్సలతో క్లినికల్ ఎక్సలెన్స్‌ను మిళితం చేస్తుందన్నారు. డ్రగ్-ఫ్రీ ఐవీఎఫ్ఎంపిక సీఏపీఏ ఇన్ విట్రో మెచ్యూరేషన్"ను మొదటిసారిగా అందిం చడం ద్వారా ఒయాసిస్ ఫెర్టిలిటీ కేంద్రం అనేది పీసీఓఎస్ ఉన్న రోగులకు లేదా మునుపటి ఐవీఎఫ్ చికిత్సలతో పేలవమైన ఫలితాలను పొందిన వారికి గణనీయ ప్రయోజనాలను అందిస్తుందన్నారు. కర్నూలులో ప్రారంభమైనప్పటి నుండి ఒయాసిస్ ఫెర్టిలిటీ స్థానికంగా అధునాతన సంతాన సాఫల్య చికిత్సలను అందించడం ద్వారా ఆరోగ్య సంరక్షణ తీరుతెన్నులను మార్చిందన్నారు. ఈ సందర్భంగా ఒయాసిస్ ఫెర్టిలిటీ సహ వ్యవస్థాపకులు, మెడికల్ డైరెక్టర్ డాక్టర్ దుర్గా జి.రావు మాట్లాడుతూ, ఒయాసిస్ ఫెర్టిలిటీకి మేం సహాయం చేస్తున్న కుటుంబాలకు నేటి వేడుక ఒక పెద్ద మైలురాయి అన్నారు. ఏపీలో మొదటి సీఏపీఏ ఐవీఎం శిశువు జననం సంతాన సాఫల్య చికిత్సలలో శ్రేష్ఠత, వినూత్నత పట్ల మా అంకితభావాన్ని చూపుతుందన్నారు. డాక్టర్ రావు కర్నూలు కేంద్రానికి సారథ్యం వహిస్తున్న డాక్టర్ విజయ లక్ష్మి మాట్లాడుతూ స్థానిక ప్రజలకు సంతాన సాఫల్య చికిత్సలు, అధునాతన సంతాన సాఫల్య సంరక్షణను అందరికీ విజయవంతంగా అందుబాటులోకి తీసుకురావడమే మా లక్ష్యం అన్నారు.

భిన్నత్వంలో ఏకత్వం అలవర్చుకోవాలి

విశాలాంధ్ర-పత్తికొండ: విద్యార్థి దశ నుండే భిన్నత్వంలో ఏకత్వం అలవర్చుకోవాలని జిల్లా పరి షత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భ్రమరాంబ సూచించారు. శిక్షా సప్తాహ కార్యక్రమంలో భాగంగా గురువారం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినీలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం మాట్లాడుతూ మనదేశంలో వివిధ రకాల మతాలు, ఆచార సంప్రదాయాలు ఉన్నప్పటికీ, భారతదేశం భిన్నత్వంలో ఏకత్వం కలిగిన దేశమని, విద్యార్థినీలు పాఠశాల వాతావరణంలో ఐక్యంగా ఉంటూ సమ దుస్తులు ధరించి విద్యను అభ్యసించడం శుభ పరిణామన్నారు. ఉపాధ్యాయులు బోధించే పాఠ్యాంశాలను శ్రద్ధగా విని మంచి ఉత్తీర్ణత ఫలితాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయులు, విద్యార్థినీలు పాల్గొన్నారు.

నామినేషన్ల పరిశీలన పూర్తి

విశాలాంధ్ర-కర్నూలు సిటీ : నగర పాలక సంస్థ స్థాయీ సంఘం కమిటీ సభ్యుల ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల పరిశీలన ప్రక్రియ పూర్తి అయిం ది. గురువారం నగరపాలక కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేసిన కార్పొరేటర్ల సమక్షంలో మేనేజర్ చిన్నరాముడు, కార్యదర్శి నాగరాజు పరిశీలన చేపట్టారు. నామినేషన్ పత్రాలన్ని సక్రమంగా ఉన్నట్లు నిర్ధారించారు. ఓటు వేసే విధానంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆర్ఓ జునైద్, క్లర్క్ జీఎం శ్రీకాంత్, రామకృష్ణ పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

దేవనకొండలో నకిలీ జోరు

- నకిలీ పురుగు మందులతో రైతులు నిలువుదోపిడీ
- అధికారులు మాత్రం తుతూ మంత్రంగా తనిఖీ
- టార్గెట్స్ పూర్తి చేస్తే విదేశాలకు టూర్



విశాలాంధ్ర -దేవనకొండ: రైతుల అవసరాన్ని ఆసరాగా చేసుకుని కొందరు వ్యాపారులు దళారీ దందాకు దిగుతున్నారు. నకిలీ పురుగు మందులను రైతులకు అంటగడితే మా కంపేని విదేశాలకు టూర్, మంచి కానుకలు , ఆఫర్లు అంటూ మరి అధికారులకు పరిస్థితి ఎలా అంటే అధికారులకు మేము చుసుకుంటాం అంటూ నకిలీ పురుగుమందులు అన్నదాతలు అంటగాడుతున్నారు రైతులు మాత్రం అప్పులు చేయక తప్పడం లేదు. గ్రామాల్లో ఉద్దెరపై ఎరువులు, విత్తనాలు, ఫెస్టిసైడ్స్ మందులు దొరకడంతో పెట్టుబడి సహాయంతో దీర్ఘకాలిక అప్పులను తీర్చుకుంటున్నారు. ఈ ఏడాది ఇప్పటికే వంటల సాగు పనులు ప్రారంభం కావడంతో రైతులు పెట్టుబడుల కోసం దళారుల వద్దకు పరుగులు తీస్తున్నారు. పంటలసాగుకు కావాల్సిన ఎరువులు, విత్తనాలు, మందులను సమకూర్చుకుంటున్నారు. ఏటా జరుగుతున్న దళారీ దందా అందరికి తెలిసిన విషయమే అయినప్పటికీ అధికార యంత్రాంగం పట్టించుకోక పోవడంతో రైతులు తీవ్రంగా నష్ట పోవాల్సి వస్తోంది. కొందరు దళారులు కొంత సొమ్మును పెట్టుబడిగా పెడుతూ పంట చేతికందగానే రైతుల నుంచి పదింతల ఆదాయాన్ని పొందుతున్నారు. ముఖ్యంగా మారుమూల గ్రామాల్లో పరిస్థితులు మరీ దారుణంగా కనిపిస్తు న్నాయి. అమాయక రైతులకు ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటు న్నారు. మండల కేంద్రంలో కొందరు బడా వ్యాపారులు పలు గ్రామాల్లో దళా రుల ను నియమించుకుని వారి ద్వారా రైతులకు ఎరువులు, పెస్టిసైడ్స్ మందులను అంటగడుతూ అవసరమైన నగదును అనాధికారికంగా గ్రామాల్లో మరెన్నో దుకాణాలు కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. అయినా అధికారులు చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నా రన్న ఆరోపణలు వస్తున్నాయి. క్షేత్ర స్థాయిలో అదికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఇష్టారాజ్యంగా అమ్మకాలు జరుగుతున్నట్లు సమాచారం. చాలా చోట్ల విచ్చలవిడిగా ఎరువులు, మందులు బ్లాక్ మార్కెట్‌లోకి తరలిస్తున్నారు. నిబంధ నలు పాటించని దుకాణాల నుంచి కొందరు అధికారులకు నెలనెలా మామూళ్ల రూపంలో అందుతున్నట్లు ఆరోపణలు లేకపోలేదు.

గుట్టు చప్పుడు కాకుండా దందా : రైతుల అమాయకత్వాన్ని ఆస రాగా చేసుకుని కొందరు దళా రులు అందినకాడికి దండుకుంటున్నారు. పంటల సాగు సమయంలో ఉద్దెరపై ఎరువులు, మందు లను అందించి వంట చేతికి రాగానే పదింతలుగా లాగేసుకుంటున్నారు. నగదుకు ఒక రేటు, ఉద్దెరకు మరో రేటును నిర్ణయిస్తున్నారు పంట చేతికి రాగానే అసలుతో కలిపి వడ్డీని అదనంగా వసూలు చేస్తున్నారు. నూటికి 20 శాతం వడ్డీని విధిస్తున్నారు. ఏదో గత్యంతరంలేక ఉద్దెరపై ఎరువులు, పురుగు మందులను తీసుకుంటున్న రైతులు పండించిన పంటంతా దళారీ పాలే అవుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దేవనకొండ మండలంలో పెరిగి పోతున్న ఫర్టిలైజర్ దుకాణాల యజ మానులు దళారుల ఆగడాలకు అధికారులు సైతం వత్తా సుపలక దంతో ఈ అక్రమ దందాకు అడ్డూ అదుపూ లేకుండా పోతోందని అధికారులు మాత్రం తనిఖీ తుతూ మంత్రంగా నిర్వహిస్తున్నారుని రైతులు వాపోతు న్నారు. గ్రామంలోని చిన్న సన్నకారు రైతులకు ఉద్దెరతో ఎరవేస్తూ ఎరువులు, విత్తనాలను సరఫరా చేస్తూ యథేచ్ఛ గా దోపిడీ చేస్తు న్నారు. ఏటా చేసిన అప్పులను తీర్చితేనే కొత్తగా ఉద్దెరపై ఎరువులు, విత్తనాలను, పురుగు మందులు ఇచ్చేందుకు ముందుకొస్తున్నారు. దళారుల ఇండ్లలోనే ఎరువులను భారీగా నిలువ చేసుకుంటూ జీరో దందాకు ఎగబడుతున్నారు. ఎలాంటి రశీదులు ఇవ్వకుం డానే విక్రయాలు జరుపుతున్నట్లు. ఏదైనా తేడా వస్తే తమకేమి తెలియదని చేతులేత్తేస్తున్నారు. మండలంలో సాగుతున్న అక్రమ ఫర్టిలైజర్, వ్యాపారం మాఫి యాను తలపిస్తున్న అధికారులు మామూలుగానే తీసు కుంటున్నా రన్న విమర్శలు వినవస్తున్నాయి. ఇప్పటికైనా వ్యవసాయ అధికారుల యంత్రాంగం స్పందించి రైతులకు న్యాయం జరిగేలా చూడాలని, అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రైతులు అధికారులను కోరుతున్నారు.

ప్రమాదాల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలి : జిల్లా కలెక్టర్, ఎస్పీ

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : రహదారులపై ప్రమాదాల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా రహదారి భద్రతా సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. సమావేశంలో జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రహదారులపై 51 బ్లాక్ స్పాట్స్ గుర్తించడం జరిగిందని, ఆ ప్రాంతాలలో ప్రమాదాల నివారణకు వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని నేషనల్ హై వే, ఆర్ అండ్ బి, పంచాయితీ రాజ్ శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. యాక్సిడెంట్ ప్రోన్ ఏరియాలుగా గుర్తించిన 52 ప్రాంతాలలో ప్రమాదాలు నివారించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఓర్వకల్లు ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు అవుతున్నందున ఓర్వకల్ ఎయిర్పోర్ట్ వద్ద వీలయితే అండర్ పాస్ లేదా అప్రోచ్ రోడ్లు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని, ఎన్‌హెచ్ 40 అధికారులను ఆదేశించారు. ఈ అంశంపై మాట్లాడేందుకు తగిన పరిష్కారంతో తన వద్దకు రావాలని కలెక్టర్ సంబంధిత అధికారికి సూచించారు. ఈ అంశంపై డిఓ లేఖను సిద్ధం చేయాలని కలెక్టర్ డిటిసిని ఆదేశించారు. నన్నూరు హౌసింగ్ కాలనీ నుండి డైరెక్ట్‌గా ఎన్‌హెచ్ రోడ్ ఉన్నందున అలా కాకుండా అవసరమైన సర్వీస్ రోడ్డును ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎల్లమ్మ గుడి దగ్గర ట్రాఫిక్‌ను నియంత్రణ ఎన్నో ఏళ్లుగా నలుగుతున్న సమస్య అని ఇది జెన్యూన్ సమస్య అని, ఈ సమస్యకు తగిన పరిష్కారం లభించేలా త్వరితగతిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ నేషనల్ హై వే అధికారులను ఆదేశించారు. కర్నూలు నగరంలో ట్రాఫిక్ రద్దీకి యాక్షన్ ప్లాన్ రూపొందించాలని కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. బళ్లారి చౌరస్తా,హాస్పిటల్, రాజ్ విహార్ తదితర ప్రాంతాల్లో ట్రాఫిక్ రద్దీకి గల కారణాలను కలెక్టర్ అధికారులతో చర్చించారు. స్ట్రీట్ వెండర్స్ కు,ఆటో స్టాండ్ ఏర్పాటు గల ప్రత్యామ్నాయ అవకాశాలను పరిశీలించాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ పోలీస్ శాఖ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఆవరణంలో కొంత స్థలాన్ని గుర్తించి ఆటో స్టాండ్ ఏర్పాటు చేసే అవకాశం ఏమైనా ఉందా పరిశీలించాలన్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు హిట్ అండ్ రన్ కేసులకు సంబంధించి 15 రోజులలోపు కేసు వెరిఫై చేసి రిపోర్ట్ను అందజేస్తే 2 లక్షల బీమా అందుతుందని ఆ దిశగా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ పోలీసు రవాణా శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. రహదారులపై ప్రమాదాలు, తీసుకోవలసిన చర్యలపై పూర్తిస్థాయిలో సమీక్ష నిర్వహిస్తామని, వచ్చే సమావేశానికి సమగ్రమైన వివరాలతో రావాలని పోలీసు, రవాణా శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ మాట్లాడుతూ నగరంలో చాలా చోట్ల సిసి కెమెరాల్లో విజువల్స్ సరిగ్గా కనపడం లేదని, దొంగత నాలను కనిపెట్టేందుకు సీసీ కెమెరాల ఏర్పాటు అవసరమని తెలిపారు. రహదారులపై ప్రమాదాలకు సంబంధించిన పూర్తి వివరాలను అందిస్తామని ఎస్పీ పేర్కొన్నారు. ట్రాన్స్పోర్ట్ కమిషనర్ శ్రీధర్ రహదారి భద్రతా సమావేశానికి సంబంధించిన అజెండా అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. సమావేశంలో అదనపు మున్సిపల్ కమిషనర్ రామలింగేశ్వర్, ఆర్ అండ్ బీ ఎస్ఈ నాగరాజు, ఆర్టీసీ ఆర్ఎం శ్రీనివాసులు, అదనపు డిఎంహెచ్ఓ భాస్కర్, ట్రాఫిక్, పంచాయతీ రాజ్, ట్రాఫిక్ పోలీసు సీఐ తదితరులు పాల్గొన్నారు.

నీటి విడుదలపై సాగునీటి సలహా మండలి సమావేశం ఏర్పాటు చేయాలి

- పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్ నుండి రిజర్వాయర్లకు నీటిని విడుదల చేయాలి
- ఉమ్మడి జిల్లాలోని చెరువులను నింపేలా కార్యాచరణ చేపట్టాలి
- ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన రాయలసీమ సాగునీటి సాధన సమితి బొజ్జా

విశాలాంధ్ర - నంద్యాల : నీటి విడుదలపై సాగు నీటి సలహా మండలి సమావేశం ఏర్పాటు చేయాలని, పోతిరెడ్డి పాడు హెడ్‌రెగ్యులేటర్ నుండి రిజర్వాయర్లకు నీటిని విడుదల చేయాలని, ఉమ్మడి జిల్లాలోని చెరువులను నింపేలా కార్యాచరణ చేపట్టాలని ప్రభుత్వానికి రాయలసీమ సాగునీటి సాధన సమితి బొజ్జా దశరథరామిరెడ్డి విజ్ఞప్తి చేశారు. భారీ వరద శ్రీశైలం రిజర్వాయర్ కు వస్తుండటంతో రిజర్వాయర్ నీటిమట్టం 854 అడుగులు చేరడంతో పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్ నుండి నీటిని విడుదల చేయాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గురువారం సమితి కార్యాలయంలో మాట్లాడుతూ తుంగభద్ర, కృష్ణా నదుల ద్వారా శ్రీశైలం ప్రాజెక్టుకు వరద భారీగా వస్తుండంతో రాయలసీమ రైతాంగం ఆనందంగా వున్నారని, పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్ నుండి రాయలసీమలోని రిజర్వాయర్లకు నీటిని విడుదల చేసేలా ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వాలని కోరారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలోని చెరువులకు నీటి విడుదల ఎలాంటి జాప్యం లేకుండా చెరువులు నింపేలాగా కార్యాచరణ చేపట్టాలని బొజ్జా కోరారు. ఈ కార్యక్రమంలో సమితి ఉపాధ్యక్షులు వై.యన్. రెడ్డి, ఏరువ రామ చంద్రారెడ్డి, నిట్టూరు సుధాకర్ రావు, సౌదాగర్ ఖాసీం మియా, భాస్కర్ రెడ్డి, పట్నం రాముడు, రాఘవేంద్ర గౌడ్, మహమ్మద్ పర్వేజ్, మనోజ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

విశాలాంధ్ర - పెద్దకడబూరు : వర్షకాలంలో సీజనల్ వ్యాధుల దృష్ట్యా గ్రామాల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు సర్పంచులకు, పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. గురువారం మండల పరిధి లోని దొడ్డిమేకల, గంగులపాడు గ్రామాల్లో ఆయన పర్యటించి గ్రామాలలో జరుగుతున్న పారిశుధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షకాలం సందర్భంగా గ్రామాల్లో అతిసార, మలేరియా వ్యాధులు ప్రభలే ప్రమాదం ఉందన్నారు. ప్రజలకు శుద్ధి చేసిన తాగునీటినే సరఫరా చేయాలని సూచించారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు రోడ్లపై నీరు నిల్వ ఉంటే బ్లీచింగ్ పౌడర్‌ను చల్లించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి పిల్లలకు, గర్భిణులకు, బాలింతలకు పౌష్టికాహారం సక్రమంగా పంపిణీ అయ్యేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జనార్ధన్, ఆయా గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శి అయ్యపురెడ్డి, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

కుందూతీరం వెంట జోరుగా వరి నాట్లు

విశాలాంధ్ర -ఉయ్యాలవాడ: కుందూనదిలో పుష్కలంగా నీరు సరఫరా జరుగుతూ ఉంది. నదీతీరం వెంట ఉన్న 14 గ్రామాల్లో రైతులు ఖరీఫ్ సీజన్‌లో భాగంగా వరి పంట సాగులో నిమగ్నమయ్యారు. గత ఏడాది వర్షాభావ పరిస్థితులు నెలకొన్నప్పటికీ ఖరీఫ్ సీజన్లో మంచి దిగుబడి లభించాయి. ఎకరాకు 42 నుంచి 46 బస్తాలు సాధించారు. దిగుబడులకు మార్కెట్లో మంచి ధర లభించింది. దీంతో ఈ ఏడాది మండలంలో అన్నదాతలు రెట్టింపు ఆశలతో వరి పంట సాగుపై ఆసక్తి కనబరుస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం వరికి మద్దతు ధర క్వింటా రూ.2,320లకు పెంచిన విషయం తెలిసిందే. సాధారణ విస్తీర్ణం 980 హెక్టార్లు కాగా ఈ ఏడాది 1200 హెక్టార్ల వరకు వరి సాగయ్యే అవకాశం ఉందని, మండల వ్యవసాయ అధికారి రాజేంద్ర కుమార్ గురువారం తెలిపారు. మంచి దిగుబడులు వస్తాయన్న ఆశాభావంతో వ్యవసాయ పనుల్లో రైతులు నిమగ్నమయ్యారు.

రాష్ట్రస్థాయి క్రీడాకారులకు దుస్తుల పంపిణీ

విశాలాంధ్ర - నందికొట్కూరు : జిల్లా కేంద్రంలో ఈనెల 27, 28 తేదీలలో జరగబోవు రాష్ట్రస్థాయి రోప్ జంప్ క్రీడాకారులకు గురువారం నందికొట్కూరు పట్టణంలోని శ్రీ నవనంది పాఠశాల చైర్మన్ బద్దుల శ్రీధర్ క్రీడా దుస్తులను పంపించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర, జాతీయస్థాయిలో మంచి ప్రతిభ కనబరిచి మన రాష్ట్రానికి మరియు ఉమ్మడి జిల్లాకు పతకాల పంట పండించి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రోప్ జంప్ కార్యదర్శి ఏసేపు, పీఈటీలు సుబ్బన్న, రాఘవేంద్ర, గుణాకర్ పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎస్ ట్యాంక్ పరిశీలించిన అధికారులు

విశాలాంధ్ర -గోనెగండ్ల : మండల కేంద్రమైన గోనెగండ్లలో గురువారం స్థానిక ఎస్ఎస్ ట్యాంక్ పనులను ఆర్ డబ్ల్యుఎస్ ఏఇ శ్రీనివాసరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఏఇ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ,వాటర్ స్టోరేజ్ గురించి, బ్లీచింగ్ పౌడర్, తగినంత కలుపుతున్నార లేదా గ్యాస్ సరిగా ఉపయోగిస్తున్నార లేదా ఫిల్టర్ బెడ్లు సరిగా ఉన్నాయి లేదా అని అడిగి తెలుసుకున్నారు. చాలా రోజుల నుంచి కాలువ నుంచి పంపింగ్ జరిగే దగ్గర తూము నిర్మించడానికి ఇబ్బంది అవుతుందని, ఈ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర రెడ్డి దృష్టికి తీసుకొని వెళ్తే ఆయన స్పందించి వెంటనే పనులు పూర్తి చేయాలని ఆర్ డబ్ల్యుఎస్ అధికారులకు ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు పనులు పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పూజారి హైమవతి భర్త అడ్వకేట్ చంద్రశేఖర్, అడ్వకేట్ వెంకటేశ్వర్లు, బేతాళ బడేసా, మదీనా, ఎన్వి బాబు నాయుడు, అక్బర్, తదితరులు పాల్గొంటున్నారు.

ప్రయాణికులకు ఇబ్బంది కలిగేలా ఆటోలు నడపవద్దు : జిల్లా ఎస్పీ

విశాలాంధ్ర -కర్నూలు క్రైం : ప్రయాణికులకు ఇబ్బంది కలిగేలా ఆటోలు నడపవద్దని జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ కర్నూలు నగర ఆటో డ్రైవర్లకు సూచించారు. గురువారం కర్నూలు జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ కర్నూలు ఎస్టీబిసి కళాశాల మైదానంలో ఆటో డ్రైవర్ల కు ఆటో టాప్ నెంబర్ల ఐడి కార్డులను అందజేశారు. ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ ఆటో డ్రైవర్లకు పలు సూచనలు చేశారు. ఆటోలు బళ్లారి చౌరస్తా, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్, టౌన్ లోని స్కూలు వంటి ముఖ్యమైన కూడళ్ళలో ఇతర వాహనదారులకు, ప్రయాణికులకు ఇబ్బంది కలిగే విధంగా ఆటోలు నడపవద్దని సూచించారు. కర్నూలు పట్టణంలో తిరిగే ఆటోలు క్రమశిక్షణతో ఉండాలన్నారు. రికార్డులు లేనటువంటి వారి,ర్యాష్ డ్రైవింగ్ చేసే ఆటో వారి వివరాలను తెలిపి పోలీసులకు సహకరించాలని కోరారు. ట్రాఫిక్ సమస్యను పరిష్కారానికి, నేరాలను అరికట్టుటకు, ఆటోల రిజిస్ట్రేషన్ లులేనివి, టాప్ నెంబర్ లు లేని, సరైన ధృవ పత్రాలు లేని ఆటోలపై మోటార్ వెహికల్ యాక్టు క్రింద చర్యలు తీసుకుంటామన్నారు. ఆటోనే జీవనోపాదిగా ఉన్న ఆటో డ్రైవర్లను దృష్టిలో ఉంచుకుని ఆటో యూనియన్ నాయకుల కోరిక మేరకు ఆటోల ధృవ పత్రాల ను పరిశీలించి, ఆటోలకు కొత్తగా ఆటో టాప్ నెంబర్లు కలిగిన క్రమ సంఖ్య ఐడిలను అందజేశామన్నారు. ధృవపత్రాలు లేని ఆటోలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామన్నారు. కర్నూలులో తిరిగే ప్రధాన రద్దీ ప్రదేశాలలో, ప్రజలకు అసౌకర్యం కల్పించకుండా క్రమపద్ధతిలో వెళ్ళాలని ఆటో డ్రైవర్లకు ఆదేశించారు. ప్రమాదాలు బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆటో డ్రైవర్లు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకో కూడదని, రాంగ్ పార్కింగ్ చేయరాదని, ఆటో డ్రైవర్స్ తప్పనిసరిగా యూనిఫామ్, లైసెన్సులు, వాహనాలకు సంబంధించిన ధృవ పత్రాలు కలిగి ఉండాలని అన్నారు. అతి వేగం, మద్యం సేవించి ఆటో నడిపేవారిని గుర్తించి కేసులు నమోదు చేస్తామన్నారు. కర్నూలు నగరం లో తిరిగే ఆటోల వలన కలిగే ప్రమాదాలు, ప్రజలకు కలిగే ఇబ్బందులపై ట్రాఫిక్ పిఎస్ కు వచ్చిన బాధిత ఫిర్యాదుల మేరకు కర్నూలు ట్రాఫిక్ పోలీసులు ఆటో యూనియన్ లీడర్లతో సంప్రదించి ఆటో డ్రైవర్ లేదా ఓనర్ ఆధార్ వివరాలతో ఉన్న వ్యక్తి ఫోటోతో పాటు అడ్రస్ కలిగిన స్కానర్ కలిగిన టాప్ నంబర్ ను ఇస్తున్నామన్నారు. ఆటో యూనియన్ లీడర్స్ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కర్నూలు డిఎస్పీ విజయశేఖర్, ట్రాఫిక్ సిఐ గౌతమి, కర్నూలు టు టౌన్ సిఐ ఇంతియాజ్ బాష, ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పత్తి సాగుపై రైతులకు అవగాహన

విశాలాంధ్ర - నందికొట్కూరు : కోరమాండల్ కృషి విజ్ఞాన కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో గురువారం సీనియర్ శాస్త్రవేత్త డా. జి ధనలక్ష్మి అధ్యక్షతన అధిక సాంద్రత పద్ధతిలో ప్రత్తి సాగుపై నందికొట్కూరు ఏడిఏ కార్యాలయంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అలాగే కృషి విజ్ఞాన కేంద్రాలు ఏర్పడి 50 సంవత్సరా లైన సందర్భంగా స్వర్ణోత్సవ కార్యక్రమం పై కూడా అవగాహన కల్పించారు. అధిక సాంద్ర పద్ధతిలో సాలుకు మధ్య దూరం 90 సే. మీ. మరియు మొక్కకు మొక్కకు మధ్య దూరం 15 సే.మీ.గా నాటలని తెలిపారు. సీనియర్ శాస్త్రవేత్త ధనలక్ష్మి మాట్లాడుతూ ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల్లో అధిక సాంద్ర పద్ధతే అధిక లాభాలు ఇస్తుందని, ఇందులో కనీసం ఎకరాకు ఎనిమిది నుండి పన్నెండు క్వింటాల దిగుబడి పొందగలమణి తెలియచేసారు. ఇందులో భాగంగా ప్రస్తుతం అరవై రోజుల పంటలో చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులను రైతులకు వివరించారు. అలాగే కేవలం 150 రోజుల్లో పంట ఒకేసారి పక్వానికి వచ్చి, పురుగు ఉధృతిని తప్పించెకోవడమే గాక, కూలీల కొరత అడదిగమించగలమణి సూచించారు. అనంతరం ఎరువులు మరియు సస్య రక్షణ చర్యలపై శాస్త్రవెత్తలు వివరించారు. వ్యవసాయం లో నూతన సాంకేతికతను జిల్లాలోని రైతంగానికి చేరవేయడానికి దేశంలో మొదటి కెవికె పుదుచ్చేరి నందు మార్చి 21, 1974లో తమిళనాడు వ్యవసాయ విశ్వవిద్యాలయం క్రింద ఏర్పడి నేటికి యాభై సంవత్సరాలైన సందర్భంగ ఈ వేడుకను నిర్వహిస్తున్నట్లు తెలియచేసారు. ప్రస్తుతం దేశం లో 731 కేవీకేలు ఉన్నాయని భవిష్యత్తులో వాటి సంఖ్య వెయ్యికి పెంచె యోచనలో భారత ప్రభుత్వం ఉన్నట్లు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో కేవీకే శాస్త్రవెత్తలు రమణయ్య, సుధాకర్, బాలరాజు, రవిగౌడ్, లక్ష్మీప్రియ మరియు కోరమాండల్ జోనల్ మేనేజర్ గోవింద రావు, ఆగ్రోనామిస్ట్ శ్రీధర్ రెడ్డి, మార్కెటింగ్ మేనేజర్ చిన్నకేశవులు మరియు ఏడిఏ, విజయ శేఖర్, ఏఓ శాషావలి, రైతులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పథకం కింద పండ్ల తోటల పెంపకం

విశాలాంధ్ర - వెలుగోడు : ఎస్సీ, ఎస్టీ, చిన్న, సన్న కారు రైతులకు పండ్ల తోటల పెంపకానికి ఉపాధి హామీ పథకం కింద ప్రోత్సాహం అందిస్తామని ఏపీవో మల్లికార్జున తెలిపారు. వెలుగోడులోని అయ్యపు రెడ్డి నగర్‌లో రైతులకు పండ్ల తోటల పెంపకంపై సమావేశాన్ని నిర్వహించారు. మామిడి మొక్కల పెంపకానికి రైతుకు ఎకరాకు 70 మొక్కలను అందజేస్తామని మూడేళ్ల పాటు మొక్కల పెంపకానికి 214 పని దినాలకు మూడేళ్ల పాటు నిర్వహణ కొరకు 99,911 రూపాయలను ఆర్థిక సహాయం అందజేస్తామన్నారు. నిమ్మ పంటకు ఎకరాకు 110 మొక్కలను అందజేసి మూడు సంవత్సరాల నిర్వహణ కొరకు 1,33,911 రూపాయల ఆర్థిక సాయం అందజేస్తా మన్నారు. జామ, కొబ్బరి, సపోటా, బత్తాయి, సీతాఫలం, దానిమ్మ, నేరేడు పంటల పెంపకానికి కూడా ఆర్థిక సహాయము అందజేస్తామన్నారు. గులాబీ తోట పెంపకానికి ఎకరానికి 500 మొక్కల చొప్పున అందజేస్తామని, రెండు సంవత్సరాల పంట నిర్వహణ కొరకు 1,14,329 రూపాయలను 271 పని దినాల కొరకు ఆర్థిక సాయం అందజేస్తా మన్నారు. మల్లెల తోట పెంపకానికి ఎకరానికి 400 మొక్కలను అందజేసి రెండు సంవత్సరాల పంట నిర్వాణ కొరకు 47,500 రూపాయలను అందజేస్తామన్నారు. అధిక ఆదాయము ఇచ్చే పండ్ల తోట పెంపకం పట్ల రైతులు ఆసక్తి కనబరిచి ముందుకు రావాలని ఏపీవో తెలిపారు.

బలిజ సంఘ యువకుల ఆత్మీయ అభినంద సభ

విశాలాంధ్ర - నంద్యాల : పట్టణంలోని సంజీవనగర్ గేట్ నందున్న అశోక్ ఫ్యామిలీ రెస్టారంట్ నందు బలిజ సంఘ యువకుల ఆత్మీయ సమావేశం బలిజ కాపు సేవాసమితి ప్రధాన కార్యదర్శి దండే వెంకట నరేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామచంద్రరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫిరోజ్ మాట్లాడుతూ బలిజ సోదరుల సహాయం ఎప్పటికి మరువలేనిదని, ఈ ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎన్ఎండి ఫరూక్ ను ప్రకటించినప్పుడు మొదటిగా తమవెంట నిలబడి కష్టపడి పనిచేసింది బలిజ సంఘం నాయకులేనని గుర్తు చేసుకున్నారు. రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖమంత్రి ఎన్ఎండి ఫరూక్ నాయకత్వంలో నంద్యాలను తిరిగి అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తామని, అందుకు మీ అందరి సహాయ సహకారాలు ఉండాలని యువతను కోరారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి వేదుర్ల రామచంద్ర రావు మాట్లాడుతూ యువత ముందుకు వచ్చి రాజకీయంగా అవకాశాలను అందిపుచ్చుకుంటూ ప్రజలకు సేవ చేసేలా ముందుకు సాగాలని, ఎన్నికలలో కష్టపడి పని చేసిన బలిజ సంఘ యువతను ఈ సందర్భంగా ఆయన అభినందించారు. అనంతరం నిర్వాహకులు ఫిరోజ్, రామచంద్ర రావులను ఘనంగా సన్మానించారు. దండే దస్తగిరి, చింటూ, మల్లికార్జున, బుజ్జితో పాటు బలిజ సంఘం యువత పాల్గొన్నారు.

విద్యార్థులు సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలి

విశాలాంధ్ర - బనగానపల్లె: విద్యార్థులు సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని టంగుటూరు మెడికల్ ఆఫీసర్ శివశంకర్ అన్నారు. టంగుటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని బనగానపల్లి, రవ్వలకొండ సమీపానగల ఏపీ మోడల్ గర్ల్స్ మహాత్మాగాంధీ జ్యోతిరావు పులే మోడల్ స్కూల్ నందు హాస్టళ్లను సందర్శించి పిల్లలకు వర్షాకలంలో వచ్చే జ్వరం, జలుబు, దగ్గు, కడుపునొప్పి, వాంతులు, విరోచనాలు, మలేరీయ, డెంగ్యూ, అతిసారం మరియు చర్మసంబంధం వ్యాధుల గురించి జాగ్రత్త తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు శివయ్య, ఎంఎల్‌హెచ్ పీపీ రమేష్, జీఎన్ఎం స్లీవ, హాస్టల్ వార్డెన్ ఎస్.పార్వతిభాయ్, ఆశా వర్కర్లు గీత తదితరులు పాల్గొన్నారు.

వేలంలో పట్టుబడిన వాహనాలకు వేలంపాట

విశాలాంధ్ర -ఆలూరు: స్థానిక స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో స్టేషన్ అవరణ నందు వివిధ కేసుల్లో అక్రమ మద్యం రవణ చేస్తూ పట్టుబడిన 8 ద్విచక్ర వాహనాలు జిల్లా ఎన్ఫోర్స్మెంట్ సుపరిడెంట్ ఎస్.రవికుమార్ ఆధ్వర్యంలో వేలంపాటలు నిర్వహించడం జరిగింది. సదురు ద్విచక్ర వాహనాలు గవర్నమెంట్ విలువ రూ.1,02,400గాను వేలం పాట దారులు రూ.1,52,500 దక్కించుకున్నారు. వీటికి జీఎస్టీ 27,450తో కలిపి రూ.1,79,900 ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చిందని ఆయన చెప్పారు. 125 కేసుల్లో పట్టుబడిన కర్ణాటక అక్రమ మద్యం 3,145 మీటర్లు,డట్స్ ఫైడ్స్ లిక్కర్ 15 లీటర్లు, నాటు సారా లీటర్లు 15 లీటర్లు. 3,175 లీటర్లు, దీని మొత్తం విలువ రూ.12,50,00 అని చెప్పారు. జిల్లా ఎన్ఫోర్స్మెంట్ సుపరిడెంట్ రవికుమార్ ఆధ్వర్యంలో ఆలూరు నుండి మొలగవల్లి వెళ్లే రస్తాలో ధ్వసం చేయడం జరిగింది. ఇకనుంచి ఎవరైనా అక్రమ కర్ణాటక మద్యం సరఫరా చేసిన అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో సెబ్ సిఐ సోమశేఖర్, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసులు పోలీస్ సిబ్బంది విజయుడు, చంద్రన్న, రామలింగమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

విస్తృతంగా ఆల్ ఇండియా మిల్లి కౌన్సిల్ కార్యక్రమాలు

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాలలో ఆల్ ఇండియా మిల్లి కౌన్సిల్ కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహిస్తామని కౌన్సిల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జీఎం గౌస్, హాఫిజ్ సలీమ్ పర్వేజ్ లు తెలిపారు. గురువారం ఆల్ ఇండియా మిల్లీ కౌన్సిల్ జిల్లా సమావేశం ఎన్జీవోస్ కాలనీలోని జిల్లా అధ్యక్షులు జీఎం గౌస్ అధ్యక్షతన మిల్లి కౌన్సిల్ కార్యాలయంలో ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆల్ ఇండియా మిల్లీ కౌన్సిల్ జిల్లా గవర్నర్ మౌలానా అబ్దుల్ మజీద్, అధ్యక్ష, కార్యదర్శులు జీఎం గౌస్, హాఫిజ్ సలీమ్, ప్రచార కార్యదర్శి ఉస్మాన్ బాషాలు మాట్లాడుతూ ఆల్ ఇండియా మిల్లీ కౌన్సిల్ రాబోయే కాలంలో విస్తృతంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. బాలికలకు ఉచిత విద్య, ఉచిత వైద్యం, పేదల అభ్యున్నతికి ఆపన్న హస్తం అందించేందుకు రుణ సదుపాయాలు, ప్రజల్లో అవగాహనా సదస్సులు నిర్వహించడం తదితర కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. అనంతరం ఆల్ ఇండియా మిల్లి కౌన్సిల్ రాష్ట్ర పొలిటకల్ కార్యదర్శిగా పఠాన్ మస్తాన్ ఖాన్‌ను ఎంపిక చేసినట్లు నియామకపత్రం అందజేశారు. రాబోయే ఆగస్టు నెల 25వ తేది జిల్లా స్థాయి సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో మిల్లి కౌన్సిల్ జిల్లా కమిటీ సభ్యులు కానాల రజాక్, వెలుగోడు మౌలానా నయీమ్, మౌలానా సులేమాన్ ఆత్మకూరు, నంద్యాల నుండి ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.